يُؤْتُوا أُولِي الْقُرْبَىٰ وَالْمَسَاكِينَ وَالْمُهَاجِرِينَ فِي سَبِيلِ اللَّهِ ۖ
وَلْيَعْفُوا وَلْيَصْفَحُوا ۗ أَلَا تُحِبُّونَ أَن يَغْفِرَ اللَّهُ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ
رَّحِيمٌ ﴿٢٢﴾ إِنَّ الَّذِينَ يَرْمُونَ الْمُحْصَنَاتِ الْغَافِلَاتِ الْمُؤْمِنَاتِ لُعِنُوا
فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿٢٣﴾ يَوْمَ تَشْهَدُ عَلَيْهِمْ
أَلْسِنَتُهُمْ وَأَيْدِيهِمْ وَأَرْجُلُهُم بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٤﴾ يَوْمَئِذٍ يُوَفِّيهِمُ
اللَّهُ دِينَهُمُ الْحَقَّ وَيَعْلَمُونَ أَنَّ اللَّهَ هُوَ الْحَقُّ الْمُبِينُ ﴿٢٥﴾ الْخَبِيثَاتُ
لِلْخَبِيثِينَ وَالْخَبِيثُونَ لِلْخَبِيثَاتِ ۖ وَالطَّيِّبَاتُ لِلطَّيِّبِينَ وَالطَّيِّبُونَ
لِلطَّيِّبَاتِ ۚ أُولَٰئِكَ مُبَرَّءُونَ مِمَّا يَقُولُونَ ۖ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٢٦﴾

منزل ٤

19. విశ్వాసులలో అపనింద వార్త వ్యాపింప వలెనని ఎవరు కోరుదురో వారికి ఇహ పరము లందును దుఃఖకరమైన బాధ యున్నది. సర్వము దేవునికి తెలియును. మీకు తెలియదు. 20. మీ యెడ దేవుని అనుగ్రహమును దయయు లేనిచో దేవుఁడు కనికరము దయయు గలవాఁడు కానిచో (మీకు వినాశము కలిగి యుండును). 21. ఓ విశ్వాసులారా! సైతాను జాడల ననుసరింపకుఁడు. ఎవఁడు సైతాను జాడల ననుసరించునో వానిని ఆ సైతాను అసహ్యములను పాప కార్యములను చేయుము అని ఆజ్ఞాపించును. మీ యెడ దేవుని అనుగ్రహమును ఆతని దయయు లేకుండినచో మీలో నెవఁడును ఎన్నటికిని పవిత్రుఁడు కాకుండును. కాని దేవుఁడు తాను కోరు వానిని పవిత్రునిఁగఁ జేయును. అల్లాః సర్వము వినుచు నెఱుఁగు వాఁడు. 22. మీలో ఘనతయు. (ధన) వసతియుఁ గలవారు బంధువులకును పేదలకును దేవుని మార్గమునందు తమ జన్మభూమి వదలి పోయిన వారికి నొసంగము అని ఒట్టు పెట్టుకొనఁగూడదు. వారు క్షమించి దయ చూపవలెను. ఏమి దేవుఁడు మిమ్ము క్షమింపవలెనని మీరు కోరరా! దేవుడు క్షమించువాడు దయగలవాఁడు. 23. ఏమియు తెలియని, విశ్వాసము గల పతివ్రతలగు స్త్రీలపై నెవరు అపనింద మోపుదురో వారు ఇహపరము లందును శాపమునకు పాత్రులగుదురు. వారికి కఠిన శిక్ష యున్నది. 24. ఆ దినమున వారు చేయుచున్న కర్మలను గూర్చి వారి నాలుకలు వారి చేతులు వారి కాళ్లు సాక్ష్య మిచ్చును. 25. ఆ దినమున దేవుఁడు వారికి తగిన సంపూర్ణ శిక్ష నొసంగును. దేవుఁడు స్పష్టముగ తెలుపునట్టి సత్యవంతుఁడు అని వారు తెలిసి కొందురు. 26. అపవిత్రలైన స్త్రీలు, అపవిత్రులైన పురుషులకు తగుదురు. (అటులనే) అపవిత్ర పురుషులు అపవిత్ర స్త్రీలకు తగుదురు. పవిత్ర స్త్రీలు పవిత్ర పురుషులకు తగుదురు. పవిత్ర పురుషులు పవిత్ర స్త్రీలకు తగుదురు. వీరు, వంచకులు పలుకు నింద్యమైన మాటలతో సంబంధము లేని వారలు, వీరికి మన్నింపును గౌరవమైన ఆహారమును గలదు.

27. యా-అయ్యు-హల్ల-జీన-ఆమనూ-లా-తద్-ఖులూ-
బుయూతన్-గైర-బుయూ-తికుమ్-హత్తా-తస్-తానిసూ-
వ-తుసల్లిమూ-తలా-అహ్‌లిహా. జాలికుమ్-ఖైరుల్-
లకుమ్-ల-తల్లకుమ్-తజెక్కరూన్. 28. ఫ-ఇల్-లమ్-
తజిదూ-ఫీహా-అహదన్-ఫలా-తద్-ఖులూహా-హత్తా-
యుూజెన-లకుమ్-వఇన్-ఖీల-లకు-ముర్-జిఊ.ఫర్-
జిఊ-హువ-అజ్‌కా-లకుమ్. వల్లాహు-బిమా-తత్-
మలూన-తలీమ్. 29. లైస-తలైకుమ్-జునాహున్-అన్-
తద్-ఖులూ-బు-యూతన్-గైర-మస్-కూనతిన్-ఫీహా-
మతాఉల్-లకుమ్. వల్లాహు-యత్-లము-మా-తుబ్-
దూన-వమా-తక్-తుమూన్. 30. ఖుల్-లిల్-మూమినీన-
యగుజ్-జూ-మిన్-అబ్-సారిహిమ్-వ-యహ్-ఫజూ-
ఫురూజహుమ్. జాలిక-అజ్‌కా-లహుమ్. ఇన్నల్లాహ-ఖబీ-
రుమ్-బిమా-యస్-నఊన్. 31. వ-ఖుల్-లిల్-
మూమినాతి-యగ్-జుజ్‌న-మిన్-అబ్-సారి-హిన్న-వ-
యహ్-ఫజ్‌న-ఫురూ-జ-హున్న-వలా-యుబ్-దీన-జీనత-
హున్న-ఇల్లా-మా-జహర-మిన్‌హా-వల్-యజ్-రిబ్న-బి-
ఖుమురి-హిన్న-తలా-జుయూ-బి-హిన్న-వలా-యుబ్-
దీన-జీనత-హున్న-ఇల్లా-లి-బుఊలతిహిన్న-ఔ-
ఆబాఇహిన్న-ఔ-ఆబాయి-బుఊలతిహిన్న-ఔ-అబ్-
నాఇహిన్న-ఔ-అబ్-నాఇ-బుఊ-లతిహిన్న-ఔ-
ఇఖ్‌వానిహిన్న-ఔ-బనీ-ఇఖ్‌వానిహిన్న-ఔ-బనీ-అఖ-
వాతిహిన్న-ఔ-నిసాఇ-హిన్న-ఔ-మా-మలకత్-ఐ-
మానుహున్న-అవిత్-తాబి-ఈన-గైరి-ఉలిల్-ఇర్బతి-
మినర్-రిజాలి-అవిత్-తిఫ్-లిల్-లజీన-లమ్-యజ్-
హరూ-తలా-ఔరా-తిన్-నిసాఇ-వలా-యజ్-రిబ్‌న-బి-
అర్-జులి-హిన్న-లి-యుత్-లమ-మా-యుఖ్-ఫీన-మిన్-
జీనతి-హిన్న-వ-తూబూ-ఇలల్లాహి-జమీ-తన్-
అయ్యుహల్-మూమినూన-ల-తల్లకుమ్-తుఫ్-లిహూన్.

قد افلح ١٨ — ٣٥٤ — النور ٢٤

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَدْخُلُوْا بُيُوْتًا غَيْرَ بُيُوْتِكُمْ حَتّٰى تَسْتَاْنِسُوْا
وَتُسَلِّمُوْا عَلٰٓى اَهْلِهَا ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿٢٧﴾ فَاِنْ لَّمْ تَجِدُوْا
فِيْهَآ اَحَدًا فَلَا تَدْخُلُوْهَا حَتّٰى يُؤْذَنَ لَكُمْ وَاِنْ قِيْلَ لَكُمُ ارْجِعُوْا
فَارْجِعُوْا هُوَ اَزْكٰى لَكُمْ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ عَلِيْمٌ ﴿٢٨﴾ لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ
اَنْ تَدْخُلُوْا بُيُوْتًا غَيْرَ مَسْكُوْنَةٍ فِيْهَا مَتَاعٌ لَّكُمْ وَاللّٰهُ يَعْلَمُ مَا تُبْدُوْنَ
وَمَا تَكْتُمُوْنَ ﴿٢٩﴾ قُلْ لِّلْمُؤْمِنِيْنَ يَغُضُّوْا مِنْ اَبْصَارِهِمْ وَيَحْفَظُوْا
فُرُوْجَهُمْ ذٰلِكَ اَزْكٰى لَهُمْ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا يَصْنَعُوْنَ ﴿٣٠﴾ وَقُلْ
لِّلْمُؤْمِنٰتِ يَغْضُضْنَ مِنْ اَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوْجَهُنَّ وَلَا يُبْدِيْنَ
زِيْنَتَهُنَّ اِلَّا مَا ظَهَرَ مِنْهَا وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلٰي جُيُوْبِهِنَّ وَلَا
يُبْدِيْنَ زِيْنَتَهُنَّ اِلَّا لِبُعُوْلَتِهِنَّ اَوْ اٰبَاۗىِٕهِنَّ اَوْ اٰبَاۗءِ بُعُوْلَتِهِنَّ اَوْ
اَبْنَاۗىِٕهِنَّ اَوْ اَبْنَاۗءِ بُعُوْلَتِهِنَّ اَوْ اِخْوَانِهِنَّ اَوْ بَنِيْٓ اِخْوَانِهِنَّ اَوْ
بَنِيْٓ اَخَوٰتِهِنَّ اَوْ نِسَاۗىِٕهِنَّ اَوْ مَا مَلَكَتْ اَيْمَانُهُنَّ اَوِ التّٰبِعِيْنَ غَيْرِ
اُولِي الْاِرْبَةِ مِنَ الرِّجَالِ اَوِ الطِّفْلِ الَّذِيْنَ لَمْ يَظْهَرُوْا عَلٰي
عَوْرٰتِ النِّسَاۗءِ وَلَا يَضْرِبْنَ بِاَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِيْنَ مِنْ
زِيْنَتِهِنَّ وَتُوْبُوْٓا اِلَى اللّٰهِ جَمِيْعًا اَيُّهَ الْمُؤْمِنُوْنَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿٣١﴾

منزل ٤

27. ఓ విశ్వాసులార! మీరు మీ యిండ్లలోనికి తప్ప నితరుల యిండ్ల లోనికి వారి సెలవు పొందక వారికి
సలామ్ చేయక ప్రవేశింపకుఁడు. అది మీకు చాల ఉత్తమమైనది. మీరు జ్ఞప్తి యందుంచి కొనుటకై అది
బోధింపఁబడెను. 28. పిదప అందు మీకెవరును కనఁబడనిచో మీకు సెలవు లభించునంత వఱకు అందు
ప్రవేశింపకుఁడు. మీరు తిరిగి పొండు అని మీకు చెప్పఁబడినచో మీరు తిరిగిపొండు. అది మీకు చాల పవిత్రమైనది.
మీరు చేయునది దేవునిగ బాగుగ తెలియును. 29. ఎవరును నివసింపని యిండ్లలో మీదేదైన సామాను ఉండినచో
మీరు సెలవు లేకయే అందు ప్రవేశించినచో మీపై దోషము లేదు. మీరు వెల్లడించు నదియు దాఁచునదియు
దేవునికి బాగుగ తెలియును. 30. ముసల్మాను పురుషులు తమ చూపులను క్రిందుగఁ జేయవలెననియు తమ
మానములను కాపాడుకొన వలెననియు అది వారికి చాల పవిత్రమైనదనియు వారు చేయునది దేవునికి తెలియును.
అనియు ఓ ప్రవక్త! వారితో పలుకుము. 31. ముసల్మాను స్త్రీలు తమ చూపులను క్రిందుగఁ జేయవలెననియు, తమ
మానములను కాపాడుకొన వలెననియు, బయలుపడునట్టిది తప్ప నితర అలంకారములను కనపఱుపఁ గూడదనియు
తమ ఱొమ్ములపై పైఁటలను వేసికొన వలెననియు, తమ భర్తలు లేక తమ తండ్రులు లేక తమభర్తల తండ్రులు
లేక తమ కొడుకులు లేక తమ భర్తల పుత్రులు లేక తమ సహోదరులు లేక తమ సహోదరుల కుమారులు లేక తమ
అక్క చెల్లెండ్ర కొడుకులు లేక తమ (మత) స్త్రీలు లేక తమ బానిస స్త్రీలు లేక ఇచ్ఛలేని సేవకులు లేక స్త్రీల
మర్మములు తెలియని బాలురు అనువారి యెదుట తప్ప నితరుల యెదుట తమ అలంకారములను కనఁబడనీయఁ
గూడదనియు, కనఁబడక యుండు తమ అలంకారములు తెలియఁబడునట్లుగా తమ పాదములను నేలపై
తట్టఁగూడదనియు, విశ్వసించిన స్త్రీలతో ఓ ప్రవక్తా! పలుకుము. ఓ విశ్వాసులారా! మీరందఱు కలిసి దేవుని క్షమాపణ
వేఁడు కొనుఁడు. మీరు జయము మోక్షము పొందుదురు.

32. వ-అన్-కిహుల్-అయామా-మిన్కుమ్-వస్-సాలిహీన-
మిన్-ఇబాది-కుమ్-వ-ఇమా-ఇకుమ్. ఇన్-యకూనూ-
ఫుఖ-రాఅ-యుగ్ని-హిముల్లాహు-మిన్-ఫజ్-లిహీ.
వల్లాహు-వాసిఉన్-అలీమ్. 33. వల్-యస్-తత్-ఫి-ఫిల్-
లజీన-లా-యజిదూన-నికాహన్-హత్తా-యుగ్-నియ-
హుము-ల్లాహు-మిన్-ఫజ్-లిహీ. వల్లజీన-యబ్-తగూనల్-
కితాబ-మిమ్మా-మలకత్-ఐమానుకుమ్-ఫ-కాతి-బూ-
హుమ్-ఇన్-అలిమ్-తుమ్-ఫీహిమ్-ఖైరన్-వ-ఆతూహుమ్-
మిమ్-మా-లిల్లా-హిల్-లజీ-ఆతాకుమ్-వలా-తుక్రిహూ-
ఫత-యాతికుమ్-అలల్-బిగాఇ-ఇన్-అరద్న-తహస్-
సునల్-లి-తబ్-తగూ-అరజల్-హయా-తిద్-దున్యా.
వమన్-యుక్-రిహ్-హున్న-ఫ-ఇన్నల్లాహ-మిమ్-బఅది-
ఇక్రాహి-హిన్న-గఫూరుర్-రహీమ్. 34. వల-ఖద్-
అన్జల్నా-ఇలైకుమ్-ఆయాతిమ్-ముబయ్యినాతిన్-వ-
మసలమ్-మినల్-లజీన-ఖలౌ-మిన్-ఖబ్లికుమ్-వ-
మౌఇ-జతల్-లిల్-ముత్తఖీన్. 35. అల్లాహు-నూరుస్-
సమావాతి-వల్-అర్జి. మసలు-నూరిహీ-క-మిష్-కాతిన్-
ఫీహా-మిస్-బాహున్. అల్-మిస్-బాహు-ఫీ-జుజా-జతిన్.
అజ్-జుజాజతు-క-అన్నహా-కౌకబున్-దుర్రియ్యుయ్-
యూఖదు-మిన్-షజ-రతిన్-ముబార-కతిన్-జైతూ-నతిల్-
లా-షర్-ఖియ్యా-తిన్-వలా-గర్-బియ్యతిన్-యకాదు-
జైతుహా-యుజీఉ-వలౌ-లమ్-తమ్-సస్హు-నారున్.
నూరున్-అలా-నూరిన్. యహ్-దిల్లాహు-లి-నూరిహీ-మన్-
యషాఉ. వ-యజ్-రిబుల్లా-హుల్-అమ్సాల-లిన్నాసి.
వల్లాహు-బి-కుల్లి-షైఇన్-అలీమ్. 36. ఫీ-బుయూతిన్-
అజినల్లాహు-అన్-తుర్-ఫఅ-వ-యుజ్-కర-ఫీహస్-
ముహూ-యుసబ్బిహు-లహూ-ఫీహా-బిల్-గుదువ్వి-వల్-
ఆసాల్.

قد افلح ۱۸ ۳۵۵ النور ۲۴

وَاَنْكِحُوا الْاَيَامٰى مِنْكُمْ وَالصّٰلِحِيْنَ مِنْ عِبَادِكُمْ وَاِمَآئِكُمْ اِنْ
يَّكُوْنُوْا فُقَرَآءَ يُغْنِهِمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ۳۲
وَلْيَسْتَعْفِفِ الَّذِيْنَ لَا يَجِدُوْنَ نِكَاحًا حَتّٰى يُغْنِيَهُمُ اللّٰهُ مِنْ
فَضْلِهٖ وَالَّذِيْنَ يَبْتَغُوْنَ الْكِتٰبَ مِمَّا مَلَكَتْ اَيْمَانُكُمْ فَكَاتِبُوْهُمْ
اِنْ عَلِمْتُمْ فِيْهِمْ خَيْرًا وَّاٰتُوْهُمْ مِّنْ مَّالِ اللّٰهِ الَّذِيْۤ اٰتٰىكُمْ وَلَا
تُكْرِهُوْا فَتَيٰتِكُمْ عَلَى الْبِغَآءِ اِنْ اَرَدْنَ تَحَصُّنًا لِّتَبْتَغُوْا عَرَضَ الْحَيٰوةِ
الدُّنْيَا وَمَنْ يُّكْرِهْهُّنَّ فَاِنَّ اللّٰهَ مِنْ بَعْدِ اِكْرَاهِهِنَّ غَفُوْرٌ
رَّحِيْمٌ ۳۳ وَلَقَدْ اَنْزَلْنَاۤ اِلَيْكُمْ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ وَّمَثَلًا مِّنَ الَّذِيْنَ
خَلَوْا مِنْ قَبْلِكُمْ وَمَوْعِظَةً لِّلْمُتَّقِيْنَ ۳۴ اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ مَثَلُ نُوْرِهٖ كَمِشْكٰوةٍ فِيْهَا مِصْبَاحٌ اَلْمِصْبَاحُ فِيْ
زُجَاجَةٍ اَلزُّجَاجَةُ كَاَنَّهَا كَوْكَبٌ دُرِّيٌّ يُّوْقَدُ مِنْ شَجَرَةٍ
مُّبٰرَكَةٍ زَيْتُوْنَةٍ لَّا شَرْقِيَّةٍ وَّلَا غَرْبِيَّةٍ يَّكَادُ زَيْتُهَا يُضِيْٓءُ وَلَوْ
لَمْ تَمْسَسْهُ نَارٌ نُوْرٌ عَلٰى نُوْرٍ يَهْدِى اللّٰهُ لِنُوْرِهٖ مَنْ يَّشَآءُ وَ
يَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ لِلنَّاسِ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۳۵ فِيْ بُيُوْتٍ اَذِنَ
اللّٰهُ اَنْ تُرْفَعَ وَيُذْكَرَ فِيْهَا اسْمُهٗ يُسَبِّحُ لَهٗ فِيْهَا بِالْغُدُوِّ وَالْاٰصَالِ ۳۶

منزل ۴

32. మీలో నెవ్వరికి పెండ్లి కాలేదో వారికిని మంచి నడవడిక గలిగియున్న మీ బానిస పురుషులకును బానిస స్త్రీలకును వివాహము చేయుఁడు. వారు నిఱుపేదలుగ నున్నచో దేవుఁడు తన అనుగ్రహముచే వారిని ధనవంతులఁగఁ జేయును. దేవుఁడు చాల సంపద లొసంగువాఁడు. సర్వము తెలిసినవాఁడు. 33. ఎవరికి పెండ్లి చేసికొను శక్తి లేదో వారు, తమకు దేవుఁడు తన అనుగ్రహముచే శక్తి నొసంగునంతవఱకు ఓపిక గలిగియుండవలెను. (1) మీ బానిసలలో నెవరు ధనమిచ్చి స్వేఛ్ఛా పత్రము వ్రాయించికొనఁగోరుదురో వారియందు మీకు మంచి నడవడిక కనఁబడినచో వారికి స్వేచ్ఛా పత్రము వ్రాసి యొసంగుఁడు. దేవుఁడు మీకు నొసంగిఉన్న ధనములో వారికిఁ గూడ కొంత ఒసంగుఁడు. (2) మీరు ఇహలోక జీవిత లాభములను సంపాదించుటకు, మీ బానిస స్త్రీలు పతివ్రతలుగ నుండఁ గోరుచున్నచో మీరు వ్యభిచారమునకై వారిని బలవంత పెట్టకుడు ఎవడు వారిని బలవంత పెట్టునో వారిపై బలాత్కారము జరిగిన పిమ్మట దేవుఁడు వారిని క్షమించువాఁడు. (3) 34. మేము మీ వద్దకు స్పష్టమైన సూచనలను మీకు పూర్వము గడచిన వారి విషయమును భయభక్తులు గలవారికి బోధయు పంపియున్నారము. 35. దేవుఁడు ఆకాశములకును భూమికిని జ్యోతి. ఆతని జ్యోతి యొక్క పోలిక ఒక గూఁటివలె నున్నది. (1) ఆ గూఁటిలో ఒక దీప మున్నది. ఆ దీపము గాజు లాంతరులో నున్నది. ఆ గాజులాంతరు, ప్రకాశించునట్టి నక్షత్రమువలె నున్నది. తూర్పు దిశను గాని పడమటి దిశను గాని లేనట్టి లాభకరమైన ఆలివు వృక్షము యొక్క నూనె అందు కాలుచున్నది. దాని నూనె తనంతట తానే దానికి అగ్ని తగులకున్నను ప్రకాశించునట్లుగ నున్నది. జ్యోతిపై జ్యోతి యున్నది. దేవుఁడు తాను కోరు వారికి తన జ్యోతి యొక్క మార్గము చూపును. దేవుఁడు జనులకు ఈ ఉదాహరణములను పోల్చి చెప్పును. దేవుఁడు ప్రతి విషయము నెఱుంగువాఁడు. 36. ఏ గృహములను మీరు గౌరవింపుఁడు. అందు తన నామము పఠింపుఁడు అని ఆజ్ఞాపించెనో అందు భక్తులు ప్రార్థింతురు. అందు ఉదయమును సాయంకాలమును పురుషులు దేవుని ధ్యానింతురు.

37. రిజాలుల్-లా-తుల్‌హీ-హిమ్-తిజా-రతున్-వలా-బై-
ఉన్-తీన్-జిక్-రిల్లాహి-వ-ఇఖా-మిస్-సేలాతి-వ-ఈ-తా-
ఇజ్-జకాతి-యఖా-ఫూన-యౌమన్-తత-ఖల్లబు-ఫీహిల్-
ఖులూబు-వల్-అబ్-సార్. 38. లి-యజ్-జి-యహు-
ముల్లాహు-అహ్సన-మా-అమిలూ-వ-యజీ-దహుమ్-
మిన్-ఫజ్-లిహీ. వల్లాహు-యర్-జుఖు-మన్-యషాఉ-బి-
గైరి-హిసాబ్. 39. వల్లజీన-కఫరూ-అత్-మాలు-హుమ్-
క-సరాబిమ్-బి-ఖీఅతిన్-యహ్-సబు-హుజ్-జమ్-ఆను-
మాఅన్. హత్తా-ఇజా-జా-అహూ-లమ్-యజిద్-హు-
షైఅన్-వ-వజదల్లాహ-ఇన్దహూ-ఫ-వఫ్-ఫాహు-
హిసాబహూ. వల్లాహు-సరీ-ఉల్-హిసాబ్. 40. ఔ-కజులు-
మాతిన్-ఫీ-బహ్‌రిల్-లుజ్జీ-య్యిన్-యగ్‌షాహు-మౌజుమ్.
మిన్-ఫౌఖిహీ మౌజుమ్-మిన్-ఫౌఖిహీ-సహాబున్.
జులుమాతుమ్-బత్-జుహా-ఫౌఖ-బత్-జిన్-ఇజా-అఖ్-
రజ-యదహూ-లమ్-యకద్-యరాహా. వ-మల్-లమ్-
యజ్-అలిల్లాహు-లహూ-నూరన్-ఫమా-లహూ-మిన్-
నూర్. 41. అలమ్-తర-అన్నల్లాహ-యుసబ్బిహు-లహూ-
మన్-ఫిస్-సమా-వాతి-వల్-అర్‌జి. వత్-తైరు-సాఫ్ఫా-తిన్-
కుల్లున్-ఖద్-అలిమ-సేలాతహూ-వతస్-బీహా-హూ.
వల్లాహు-అలీముమ్-బిమా-యఫ్-అలూన్. 42. వ-
లిల్లాహి-ముల్-కుస్-సమావాతి-వల్-అర్‌జి-వ-ఇలల్లా
హిల్-మసీర్. 43. అలమ్-తర-అన్నల్లాహ-యుజ్‌జీ-సహా-
బన్-సుమ్మ-యు-అల్లిఫు-బైనహూ-సుమ్మ-యజ్-
అలుహూ-రుకామన్-ఫ-తరల్-వద్‌ఖ-యఖ్-రుజు-మిన్-
ఖిలా-లిహీ-వ-యునజ్-జిలు-మినస్-సమాఇ-మిన్-
జిబాలిన్-ఫిహా-మిమ్-బరదిన్-ఫ-యుసీబు-బిహీ-మన్-
యషాఉ. వ-యస్-రిఫుహూ-అమ్-మన్-యషాఉ-
యకాదు-సనా-బర్-ఖిహీ-యజ్-హబు-బిల్-అబ్-సార్.

قد افلح ۱۸ ۳۵۶ النور ۲۴

رِجَالٌ لَّا تُلْهِيهِمْ تِجَارَةٌ وَّلَا بَيْعٌ عَنْ ذِكْرِ اللّٰهِ وَاِقَامِ الصَّلٰوةِ وَ
اِيْتَآءِ الزَّكٰوةِ يَخَافُونَ يَوْمًا تَتَقَلَّبُ فِيهِ الْقُلُوبُ وَالْاَبْصَارُ ۝٣٧
لِيَجْزِيَهُمُ اللّٰهُ اَحْسَنَ مَا عَمِلُوا وَيَزِيدَهُمْ مِّنْ فَضْلِهٖ وَاللّٰهُ يَرْزُقُ
مَنْ يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ۝٣٨ وَالَّذِينَ كَفَرُوٓا اَعْمَالُهُمْ كَسَرَابٍ
بِقِيعَةٍ يَّحْسَبُهُ الظَّمْاٰنُ مَآءً حَتّٰٓى اِذَا جَآءَهٗ لَمْ يَجِدْهُ شَيْـًٔا وَّ
وَجَدَ اللّٰهَ عِنْدَهٗ فَوَفّٰىهُ حِسَابَهٗ وَاللّٰهُ سَرِيعُ الْحِسَابِ ۝٣٩ اَوْ
كَظُلُمٰتٍ فِي بَحْرٍ لُّجِّيٍّ يَّغْشٰىهُ مَوْجٌ مِّنْ فَوْقِهٖ مَوْجٌ مِّنْ فَوْقِهٖ
سَحَابٌ ظُلُمٰتٌ بَعْضُهَا فَوْقَ بَعْضٍ اِذَآ اَخْرَجَ يَدَهٗ لَمْ يَكَدْ
يَرٰىهَا وَمَنْ لَّمْ يَجْعَلِ اللّٰهُ لَهٗ نُورًا فَمَا لَهٗ مِنْ نُّورٍ ۝٤٠ اَلَمْ تَرَ اَنَّ
اللّٰهَ يُسَبِّحُ لَهٗ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ وَالطَّيْرُ صٰٓفّٰتٍ كُلٌّ قَدْ
عَلِمَ صَلَاتَهٗ وَتَسْبِيحَهٗ وَاللّٰهُ عَلِيمٌ بِمَا يَفْعَلُونَ ۝٤١ وَلِلّٰهِ مُلْكُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاِلَى اللّٰهِ الْمَصِيرُ ۝٤٢ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يُزْجِي سَحَابًا ثُمَّ
يُؤَلِّفُ بَيْنَهٗ ثُمَّ يَجْعَلُهٗ رُكَامًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلٰلِهٖ وَيُنَزِّلُ
مِنَ السَّمَآءِ مِنْ جِبَالٍ فِيهَا مِنْ بَرَدٍ فَيُصِيبُ بِهٖ مَنْ يَّشَآءُ وَ
يَصْرِفُهٗ عَنْ مَّنْ يَّشَآءُ يَكَادُ سَنَا بَرْقِهٖ يَذْهَبُ بِالْاَبْصَارِ ۝٤٣

منزل ۴

37. ఆ పురుషులు ఖరీదు చేయుటలోఁగాని అమ్ముటలోఁగాని నిమగ్నులై దేవుని ధ్యానమును నమాజు చేయుటను జకాతు దానము చేయుటను మఱచునట్టి వారు కారు. ఏ దినమున మనస్సులును కన్నులును మాఱి పోవునో అట్టి దినమునకు వారు భయపడుదురు. 38. వారు చేసిన సత్కార్యములకు దేవుఁడు వారికి ప్రతిఫలము నొసంగును. తన అనుగ్రహముచే వారికి హెచ్చుగా నొసంగును. దేవుఁడు తానుకోరు వారికి అమితముగ నొసంగును. 39. ఎవరు విశ్వసింపలేదో వారి కర్మలు మైదానములోని యెండమావుల వలె నున్నవి. దప్పిగొన్న వాఁడు వానిని నీళ్లుగా భావించును. తుదకు వాని వద్దకు పోఁగా అవి యేమియు లేనివిగ వానికి కనఁబడెను. వాఁడు అచ్చట దేవుని తీర్పును పొందెను. దేవుఁడు వాని లెక్క పూర్తిగా తీర్చి వేసెను. దేవుఁడు అతి శీఘ్రముగ లెక్క చూచువాఁడు. 40. లేక (అవిశ్వాసుల కర్మలు) చాల లోఁతుగల సముద్రములోని చీఁకటులవలె నున్నవి. దానిపై నొక గొప్ప అల క్రమ్ముకొని యున్నది. దానిపై మఱొక గొప్ప అల క్రమ్ముకొని యున్నది. ఆ అలలపై మేఘము క్రమ్ముకొని యున్నది. చీఁకటులు ఒకదానిపై నొకటి క్రమ్ముకొని యున్నవి. అపుడు ఎవఁడైన తన చేతిని (చూడవలెనని) చాఁచినచో దానిని చూడలేఁడు. ఎవనికి దేవుఁడు కాంతి నొసంగ లేదో వాని కెచ్చటను కాంతి లభింపదు. 41. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తమును, ఱెక్కలు విప్పి ఎగురుచున్న పక్షులును, దేవుని పవిత్రతను కొనియాడు చుండుట నీవు చూడలేదా! ప్రతి వస్తువును తాను చేయవలసిన ప్రార్థనయు, ధ్యానమును నెఱింగి యున్నది. వారు చేయునదంతయు దేవునికి తెలియును. 42. ఆకాశములలోను భూమిలోను దేవునిదే ప్రభుత్వము. తుదకు సర్వము దేవుని యొద్దకే మరలి పోవలసి యున్నది. 43. దేవుఁడు మేఘములను నడుపుచు వానిని ఒక దానితో నొకటి కలుపుచు మఱియు వానిని ఒక దానిపై నొకదానిని పొరలుగా నుంచుటను నీవు చూడలేదా! ఆ పిమ్మట దాని మధ్యనుండి వర్షము బయటికి వచ్చుటను నీవు చూచెదవు. దేవుఁడు కొండల వంటి మేఘముల నుండి వడగండ్లు కురియించును. ఆ పిమ్మట తాను కోరు వారిపై వానిని పడవేయును. తాను కోరు వారిని వానినుండి రక్షించును. మేఘములో మెఱుపు కన్నుల చూపులను ఇపుడే హరించి తీసికొని పోవునట్లుండును.

44. యుఖేల్లి-బుల్లాహుల్-లైల-వన్-నహార. ఇన్న-ఫీ-
జాలిక-ల-ఇబ్-రతల్-లి-ఉలిల్-అబ్-సార్. 45. వల్లాహు-
ఖలఖ-కుల్ల-దాబ్బ-తిమ్-మిన్-మాఇన్-ఫ-మిన్-హుమ్-
మన్-యమ్షీ-అలా-బత్-నిహీ-వ-మిన్-హుమ్-మన్-
యమ్షీ-తలా-రిజ్-లైని-వ-మిన్-హుమ్-మన్-యమ్షీ-
తలా-అర్-బఇన్-యఖ్-లుఖుల్లాహు. మా-యషాఉ.
ఇన్నల్లాహ-తలా-కుల్లి-షైఇన్-ఖదీర్. 46. లఖద్-అన్-
జల్నా-ఆయాతిమ్-ముబయ్యినాతిన్. వల్లాహు-యహ్దీ-
మన్-యషాఉ-ఇలా-సిరాతిమ్. ముస్తఖీమ్. 47. వ-
యఖూలూన-ఆమన్నా-బిల్లాహి-వ-బిర్-రసూలి-వ-
అతఅ్నా-సుమ్మ-యతవల్లా-ఫరీఖుమ్-మిన్-హుమ్-.
మిమ్-బఅ్ది-జాలిక. వమా-ఉలా-ఇక-బిల్-మూమినీన్.
48. వ-ఇజా-దుఉా-ఇలల్లాహి-వ-రసూలిహీ-లి-యహ్-
కుమ-బైనహుమ్-ఇజా-ఫరీ-ఖుమ్-మిన్-హుమ్-ముఅ్-
రిజూన్. 49. వ-ఇన్-యకుల్-లహు-ముల్-హఖ్ఖు-
యాతూ-ఇలైహి-ముజ్-ఇనీన్. 50. అఫీ-ఖులూ-బిహిమ్-
మరజున్-అమిర్-తాబూ-అమ్-యఖా-ఫూన-అన్-యహీ-
ఫల్లాహు-అలైహిమ్-వ-రసూలు-హూ-బల్-ఉలాఇక-
హుముజ్-జాలిమూన్. 51. ఇన్నమా-కాన-ఖౌలల్-
మూమినీన-ఇజా-దుఉా-ఇలల్లాహి-వ-రసూలిహీ-లి-
యహ్కుమ-బైనహుమ్-అన్-యఖూలూ-సమిఅ్నా-వ-
అతఅ్నా. వ-ఉలా-ఇక-హుముల్-ముఫ్-లిహూన్. 52. వ-
మన్-యుతి-ఇల్లాహ-వ-రసూ-లహూ-వ-యఖ్-షల్లాహ-
వ-యత్-తఖ్హి-ఫ-ఉలాఇక-హు ముల్-ఫాఇజూన్. 53.
వ-అఖ్-సమూ-బిల్లాహి-జహ్ద-ఐమా-నిహిమ్-ల-ఇన్-
అమర్-తహుమ్-ల-యఖ్-రుజున్న-ఖుల్-లాతుఖ్-
సిమూ-తాఅతుమ్-మఅ్-రూఫతున్. ఇన్నల్లాహ-ఖబీరుమ్-
బిమా-తఅ్-మలూన్.



يُقَلِّبُ اللّٰهُ الَّيْلَ وَالنَّهَارَ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِي الْاَبْصَارِ ﴿۴۴﴾
وَاللّٰهُ خَلَقَ كُلَّ دَاۗبَّةٍ مِّنْ مَّاۗءٍ ۚ فَمِنْهُمْ مَّنْ يَّمْشِيْ عَلٰي بَطْنِهٖ ۚ وَمِنْهُمْ
مَّنْ يَّمْشِيْ عَلٰي رِجْلَيْنِ ۚ وَمِنْهُمْ مَّنْ يَّمْشِيْ عَلٰٓي اَرْبَعٍ ۭ يَخْلُقُ اللّٰهُ مَا
يَشَاۗءُ ۭ اِنَّ اللّٰهَ عَلٰي كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿۴۵﴾ لَقَدْ اَنْزَلْنَآ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ ۭ وَ
اللّٰهُ يَهْدِيْ مَنْ يَّشَاۗءُ اِلٰي صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۴۶﴾ وَيَقُوْلُوْنَ اٰمَنَّا
بِاللّٰهِ وَبِالرَّسُوْلِ وَاَطَعْنَا ثُمَّ يَتَوَلّٰى فَرِيْقٌ مِّنْهُمْ مِّنْۢ بَعْدِ
ذٰلِكَ ۭ وَمَآ اُولٰۗىِٕكَ بِالْمُؤْمِنِيْنَ ﴿۴۷﴾ وَاِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ
لِيَحْكُمَ بَيْنَهُمْ اِذَا فَرِيْقٌ مِّنْهُمْ مُّعْرِضُوْنَ ﴿۴۸﴾ وَاِنْ يَّكُنْ لَّهُمُ الْحَقُّ
يَاْتُوْٓا اِلَيْهِ مُذْعِنِيْنَ ﴿۴۹﴾ اَفِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ اَمِ ارْتَابُوْٓا اَمْ
يَخَافُوْنَ اَنْ يَّحِيْفَ اللّٰهُ عَلَيْهِمْ وَرَسُوْلُهٗ ۭ بَلْ اُولٰۗىِٕكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿۵۰﴾
اِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِيْنَ اِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ لِيَحْكُمَ
بَيْنَهُمْ اَنْ يَّقُوْلُوْا سَمِعْنَا وَاَطَعْنَا ۭ وَاُولٰۗىِٕكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿۵۱﴾ وَمَنْ
يُّطِعِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَخْشَ اللّٰهَ وَيَتَّقْهِ فَاُولٰۗىِٕكَ هُمُ الْفَاۗىِٕزُوْنَ ﴿۵۲﴾
وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَىِٕنْ اَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ۭ قُلْ لَّا
تُقْسِمُوْا ۚ طَاعَةٌ مَّعْرُوْفَةٌ ۭ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ﴿۵۳﴾



44. దేవుఁడు రేయింబవళ్లను మార్చు చుండును నిశ్చయముగ అందు కన్నులు గల వారికి బోధయున్నది. 45. దేవుఁడు ప్రతి ప్రాణిని నీటితో సృష్టించి యున్నాఁడు. అందు కొన్ని తమ కడుపుతో ప్రాఁకునవి గలవు. కొన్ని రెండు కాళ్లతో నడచునవి గలవు. కొన్ని నాలుగు కాళ్లతో నడచునవి గలవు. దేవుఁడు తాను కోరునది సృష్టించును. నిశ్చయముగ దేవుఁడు సర్వము పై శక్తి గల వాఁడు. 46. మేము సత్యమును స్పష్టముగ తెలుపునట్టి సూచనలను పంపితిమి. దేవుఁడు తాను కోరువారికి సన్మార్గము చూపును. 47. (వంచక) జనులు "మేము దేవునిని అతని ప్రవక్తను విశ్వసించి విధేయుల మైతిమి" అని పలుకుదురు. మరల దాని పిదప వారిలోని కొందఱు తిరిగి పోవుదురు. వారు విశ్వసించిన వారలు కారు. 48. వారి మధ్య తీర్పు కావించుటకై దేవుని వద్దకును అతని ప్రవక్త వద్దకును వారు పిలువఁబడు నపుడు వారిలో ఒక పక్షము వారు రాకుండ ముఖము త్రిప్పి కొనిపోవుదురు. 49. వారికి హక్కు రావలసి యున్నచో ప్రవక్త వద్దకు వారు విధేయులై వత్తురు. 50. ఏమి? వారి హృదయములలో రోగ మున్నదా? లేక వారు సందేహములో పడియున్నారా? లేక దేవుఁడును అతని ప్రవక్తయు వారి విషయము చేయుదురని వారికి భయమున్నదా? అట్లు కాదు. వారే అన్యాయమున నున్నారు. 51. దేవుని వద్దకును అతని ప్రవక్త వద్దకును, విశ్వాసుల మధ్య తీర్పు కావించుటకై పిలువఁబడునపుడు "మేము వింటిమి. విధేయుల మైతిమి" అని పలుకుటయే వారి మాట. వారే జయము నొందు వారలు. 52. ఎవరు దేవునికిని అతని ప్రవక్తకును విధేయులై దేవునికి భయపడి భక్తి మార్గము ననుసరింతురో వారే తమ కోరికల పొందువారు. 53. "నీవు అజ్ఞాపించినచో సర్వము వదలి వెడలుదుము" అని వారు (వంచకులు) దేవుని ప్రమాణములు చేయుచు చాల గట్టిగ శపథము చేయుదురు. "మీరు శపథములు చేయకుఁడు. ధర్మ ప్రకారముగ విధేయత గలిగి యుండ వలెను. మీరు చేయునదంతయు దేవునికి తెలియును." అని ఓ ప్రవక్తా! పలుకుము.

54. ఖుల్-అతీ-ఉల్లాహ-వ-అతీ-ఉర్-రసూల-ఫ-ఇన్-
తవల్-లౌ-ఫ-ఇన్నమా-అలైహి-మా-హుమ్మిల-వ-
అలైకుమ్-మా-హుమ్మిల్-తుమ్. వ-ఇన్-తుతీ-ఊహు-
తహ్-తదూ. వమా-అలర్-రసూలి-ఇల్-లల్-బలా-గుల్-
ముబీన్. 55. వ-అదల్లా-హుల్లజీన-ఆమనూ-మిన్-కుమ్-
వ-అమిలుస్-సాలిహాతి-ల-యస్-తఖ్-లి-ఫన్న-హుమ్-
ఫిల్-అర్జి-కమస్-తఖ్-ల-ఫల్లజీన-మిన్-ఖబ్-లిహిమ్-
వ-ల-యుమక్కి-నన్న-లహుమ్-దీన-హుముల్ల-జిర్-తజా-
లహుమ్-వ-ల-యుబద్ది-లన్నహుమ్-మిమ్-బఅ్ది-
ఖౌఫిహిమ్-అమ్నన్. యఅ్-బుదూననీ-లా-యుష్రికూన-
బీ-షైఅన్-వ-మన్-కఫర-బఅ్ద-జాలిక-ఫ-ఉలాఇక-
హుముల్-ఫా-సిఖూన్. 56. వ-అఖీ-ముస్-సలాత-వ-
ఆతుజ్-జకాత-వ-అతీ-ఉర్-రసూల-ల-అల్లకుమ్-తుర్-
హమూన్. 57. లా-తహ్-సబన్నల్-లజీన-కఫరూ-ముఅ్-
జిజీన-ఫిల్-అర్జి-వ-మావా-హుమున్నారు. వ-ల-బీసల్-
మసీర్. 58. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లి-యస్-
తాజిన్-కుముల్ల-జీన-మలకత్-ఐమానుకుమ్-వల్లజీన-
లమ్-యబ్లు-గుల్-హులుమ-మిన్కుమ్-సలాస-
మర్రాతిన్. మిన్-ఖబ్లి-సలాతిల్-ఫజ్రి-వ-హీన-తజ-ఊన-
సియాబకుమ్-మినజ్-జహీరతి-వ-మిమ్-బఅ్ది-
సలాతిల్-ఇషాఇ. సలాసు-ఔరాతిల్-లకుమ్. లైస-
అలైకుమ్-వలా-అలైహిమ్-జునా-హుమ్-బఅ్ద-హున్న.
తవ్వా-ఫూన-అలైకుమ్-బఅ్-జుకుమ్-అలా-బఅ్జిన్.
కజాలిక-యుబయ్యి-నుల్లాహు-లకుముల్-ఆయాతి.
వల్లాహు-అలీమున్-హకీమ్.



قُلْ اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْهِ
مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَّا حُمِّلْتُمْ ۭ وَاِنْ تُطِيْعُوْهُ تَهْتَدُوْا ۭ وَمَا عَلَى
الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿٥٤﴾ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَ
عَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ
مِنْ قَبْلِهِمْ ۠ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ
مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ۭ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَـيْـــًٔا ۭ وَمَنْ
كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰۗىِٕكَ هُمُ الْفٰسِقُوْنَ ﴿٥٥﴾ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَ
اٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿٥٦﴾ لَا تَحْسَبَنَّ
الَّذِيْنَ كَفَرُوْا مُعْجِزِيْنَ فِي الْاَرْضِ ۚ وَمَاْوٰىهُمُ النَّارُ ۭ وَلَبِئْسَ
الْمَصِيْرُ ﴿٥٧﴾ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِيَسْتَاْذِنْكُمُ الَّذِيْنَ مَلَكَتْ ع ١٢
اَيْمَانُكُمْ وَالَّذِيْنَ لَمْ يَبْلُغُوا الْحُلُمَ مِنْكُمْ ثَلٰثَ مَرّٰتٍ ۭ مِنْ
قَبْلِ صَلٰوةِ الْفَجْرِ وَحِيْنَ تَضَعُوْنَ ثِيَابَكُمْ مِّنَ الظَّهِيْرَةِ
وَمِنْۢ بَعْدِ صَلٰوةِ الْعِشَاۗءِ ڜ ثَلٰثُ عَوْرٰتٍ لَّكُمْ ۭ لَيْسَ عَلَيْكُمْ وَ
لَا عَلَيْهِمْ جُنَاحٌۢ بَعْدَهُنَّ ۭ طَوّٰفُوْنَ عَلَيْكُمْ بَعْضُكُمْ عَلٰي
بَعْضٍ ۭ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿٥٨﴾



54. “మీరు దేవునికి ప్రవక్తకును విధేయులై యుండుఁడు.” అని ఓ ప్రవక్తా! పలుకుము. ఆ పిదప మీరు ముఖము త్రిప్పికొని పోతిరా ఆతనికి విధింపఁబడి యున్న దాని భారము ఆతనిపై నున్నది. మీకు విధింపఁబడి యున్న దాని భారము మీపై నున్నది. మీరు ఆతని మాట వినినచో మీరు సన్మార్గము పొందుదురు. స్పష్టముగ ప్రచారము చేయుటయే ప్రవక్తపై నున్న విధి. 55. మీలో నెవరు విశ్వసించి సత్కార్యములు చేయుదురో అట్టి వారికి దేవుఁడు, వారి పూర్వులకు ప్రభుత్వము నొసంగి నట్లు తప్పక వారికిఁ గూడ భూమిపై ప్రభుత్వము నొసంగు ననియు, తాను వారి కొఱకు సమ్మతించియున్న వారి మతమును వారి కొఱకు బలపఱచు ననియు, వారి కున్న భయమును తొలఁగించి దానికి బదులుగ వారికి శాంతి నొసంగు ననియు, వాగ్దానము చేసి యున్నాఁడు. వారు నన్ను ఆరాధింతురు. నాకు సాటిగ నితరులను చేయరు. ఎవరు దీనికి పిమ్మట కృతఘ్నుత వహింతురో వారే అవిధేయులు. 56. మీరు నమాజులను స్థిరముగ సలుపుఁడు. జకాతు నొసంగుఁడు. ప్రవక్తకు విధేయులు కండు. మీరు అనుగ్రహము పొందుదురు. 57. అవిశ్వాసులు తప్పించికొని భూమిపై పాఱిపోవుదురని నీవు తలంపకుము. వారి నివాసము నరకాగ్ని, అది చాల చెడ్డ నివాసము. 58. ఓ విశ్వాసులారా! మీ బానిసలును యుక్త వయస్సు రాని వారును మూఁడు వేళలు అనగా ఫజరు నమాజునకు ముందును మధ్యాహ్నము మీరు వస్త్రములు విడిచియున్నపుడును రాత్రి నమాజునకు తరువాతను మీ వద్దకు సెలవు పుచ్చుకొని లోపలికి రావలెను. ఈ మూఁడు వేళలు మీరు ఏకాంతమునందుండు సమయములు. ఈ సమయములందుఁ దప్ప వేఱు సమయములలో సెలవు లేనిది వచ్చిన మీకును వారికిని దోషము లేదు. (ఎందుకన)వారు మీ వద్దకు వచ్చుచు పోవుచుందురు. మీలో ఒకరి నొద్దకు నొకరు వచ్చుచు పోవుచుందురు. ఇట్లు దేవుఁడు ధర్మములను స్పష్టముగ వివరించి మీకు తెలుపుచున్నాఁడు. అల్లాః సర్వము తెలిసినవాఁడు, వివేచనాపరుఁడు.

59. వ-ఇజా-బల-గల్-అత్-ఫాలు-మిన్-కుముల్-
హులుమ-ఫల్-యస్-తాజేనూ-కమస్-తాజేనల్-లజీన-
మిన్-ఖబ్-లిహిమ్, కజాలిక-యుబయ్యి-నుల్లాహు-లకుమ్.
ఆయా-తిహీ-వల్లాహు-తలీమున్. హకీమ్. 60. వల్-ఖవా-
ఇదు-మినన్-నిసా-ఇల్లాతీ-లాయర్-జూన-నికాహన్-
ఫలైస-అలైహిన్న-జునాహున్-అన్-యజఅన-సియా-
బహున్న-గైర-ముత-బర్రి-జాతిమ్-బి-జీనతిన్. వ-అన్-
యస్-తత్-ఫిఫ్న-ఖైరుల్-లహున్న. వల్లాహు-సమీ-ఉన్-
అలీమ్. 61. లైస-అలల్-అత్మా-హరజున్. వలా-అలల్
అత్-రజి-హరజున్-వలా-అలల్-మరీజి-హరజున్-వలా-
అలా-అన్-ఫుసికుమ్-అన్-తాకులూ-మిమ్-బుయూ-
తికుమ్-ఔ-బుయూతి-ఆబా-ఇకుమ్-ఔ-బుయూతి-
ఉమ్మ-హాతికుమ్-ఔ-బుయూతి-ఇఖ్వానికుమ్-ఔ-
బుయూతి-అఖ-వాతికుమ్-ఔ-బుయూతి-అత్-మా-
మికుమ్-ఔ-బుయూతి-అమ్మా-తికుమ్-ఔ-బుయూతి-
అఖ్వాలికుమ్-ఔ-బుయూతి-ఖాలా-తికుమ్-ఔ-మా-
మలక్-తుమ్-మఫా-తిహహూ-ఔ సదీ-ఖికుమ్-లైస-
అలైకుమ్-జునాహున్-అన్-తాకులూ-జమీఅన్-ఔఅష్తా-
తన్. ఫ-ఇజా-దఖల్-తుమ్-బుయూ తన్-ఫ-సల్లిమూ-
అలా-అన్-ఫుసికుమ్-తహియ్యతమ్-మిన్-ఇన్-దిల్లాహి-
ముబా-రకతన్-తయ్యి-బతన్-కజాలిక-యుబయ్యి-
నుల్లాహు-లకుముల్-ఆయాతి-ల-అల్లకుమ్-తత్-ఖిలూన్.



وَاِذَا بَلَغَ الْاَطْفَالُ مِنْكُمُ الْحُلُمَ فَلْيَسْتَاْذِنُوْا كَمَا
اسْتَاْذَنَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ
اٰيٰتِهٖ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿٥٩﴾ وَالْقَوَاعِدُ مِنَ النِّسَآءِ الّٰتِىْ
لَا يَرْجُوْنَ نِكَاحًا فَلَيْسَ عَلَيْهِنَّ جُنَاحٌ اَنْ يَّضَعْنَ
ثِيَابَهُنَّ غَيْرَ مُتَبَرِّجٰتٍۭ بِزِيْنَةٍ ؕ وَاَنْ يَّسْتَعْفِفْنَ
خَيْرٌ لَّهُنَّ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿٦٠﴾ لَيْسَ عَلَى الْاَعْمٰى
حَرَجٌ وَّلَا عَلَى الْاَعْرَجِ حَرَجٌ وَّلَا عَلَى الْمَرِيْضِ حَرَجٌ
وَّلَا عَلٰٓى اَنْفُسِكُمْ اَنْ تَاْكُلُوْا مِنْۢ بُيُوْتِكُمْ اَوْ
بُيُوْتِ اٰبَآئِكُمْ اَوْ بُيُوْتِ اُمَّهٰتِكُمْ اَوْ بُيُوْتِ اِخْوَانِكُمْ
اَوْ بُيُوْتِ اَخَوٰتِكُمْ اَوْ بُيُوْتِ اَعْمَامِكُمْ اَوْ بُيُوْتِ عَمّٰتِكُمْ
اَوْ بُيُوْتِ اَخْوَالِكُمْ اَوْ بُيُوْتِ خٰلٰتِكُمْ اَوْ مَا مَلَكْتُمْ
مَّفَاتِحَهٗٓ اَوْ صَدِيْقِكُمْ ؕ لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ
تَاْكُلُوْا جَمِيْعًا اَوْ اَشْتَاتًا ؕ فَاِذَا دَخَلْتُمْ بُيُوْتًا
فَسَلِّمُوْا عَلٰٓى اَنْفُسِكُمْ تَحِيَّةً مِّنْ عِنْدِ اللّٰهِ مُبٰرَكَةً
طَيِّبَةً ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿٦١﴾ ع



59. మీలోని బాలురు యుక్త వయస్సు పొందినచో వారికంటె మునుపటివారు సెలవు పుచ్చుకొన్నట్లు వారును
సెలవు పుచ్చుకొనవలెను. ఇట్లు దేవుఁడు తన ధర్మములను స్పష్టముగ మీకు తెలుపు చున్నాడు. దేవుడు సర్వజ్ఞుఁడు.
వివేచనాపరుఁడు. 60. పెండ్లియాస లేని వయస్సు చెల్లిన స్త్రీలు తమ అలంకారము బయలు పడకుండునట్లుగ
తమపై వస్త్రములను తీసివేసినచో వారిపై దోషము లేదు. వారు అట్లు చేయకుండుట వారికి శ్రేష్ఠము. దేవుఁడు
సర్వము వినువాఁడు తెలిసినవాఁడు. 61. మీ యిండ్లలో లేదా మీ తండ్రుల యిండ్లలో లేదా మీ తల్లుల యిండ్లలో
లేదా మీ సహోదరుల గృహములలో లేదా మీ అక్క చెల్లెండ్ర యిండ్లలో లేదా మీ పిన్నతండ్రుల యిండ్లలో లేదా
మీ మేనత్తల యిండ్లలో లేదా మీ మేనమామల యిండ్లలో లేదా మీ పిన్నమ్మల యిండ్లలో లేదా బీగములు మీ
స్వాధీనములో నున్నట్టి యిండ్లలో లేదా మీ స్నేహితుల యిండ్లలో భుజించునట్టి గ్రుడ్డివారిపైనను దోషము లేదు.
కుంటివారిపైనను దోషము లేదు. రోగిపైనను దోషము లేదు. మీ పైనను దోషము లేదు. మీరందఱును కలిసి
భుజించినను లేదా వేర్వేఱుగ భుజించినను మీపై దోషము లేదు. మీరు గృహములలో ప్రవేశించు నపుడు మీ
వారికి సలామ్ చేయవలెను. ఇది దేవుని దీవన. శుభము, పవిత్రతయుఁ గలది. మీరు గ్రహించుటకు దేవుఁడు ఇట్లు
వివరించి తన ధర్మములను మీకు స్పష్టముగ తెలుపు చున్నాఁడు.

62. ఇన్న-మల్-మూమినూన-ల్ల-జీన-ఆమనూ-బిల్లహివ-రసూలిహీ-వ-ఇజా-కానూ-మతేహూ-తేలా-అమ్రిన్-జామి-ఇల్-లమ్-యజ్-హబూ-హేత్తా-యస్తా-జీనూహు-ఇన్నల్లజీన-యస్-తా-జీనూనక-ఉలాఇ-కల్లజీన-యూమినూన-బిల్లాహి-వ-రసూలిహీ-ఫ-ఇజస్-తాజేనూక-లి-బతేజి-షాని-హిమ్-ఫాజేల్-లిమన్-షీత-మిన్హుమ్-వస్-తగ్-ఫిర్-లహుముల్లాహ. ఇన్నల్లాహ-గఫూరుర్-రహీమ్. 63. లాతజ్-తేలూ-దుతే-అర్-రసూలి. బైన-కుమ్-క-దుఆఇ-బత్-జికుమ్-బతే-జన్-ఖద్-యతే-లముల్లా-హుల్ల-జీన-యత-సల్ల-లూన-మిన్కుమ్-లివాజేన్-ఫల్-యహ్-జేరిల్ల-జీన-యుఖా-లిఫూన-తేన్-అమ్రిహీ-అన్-తుసీ-బహుమ్-ఫిత్-నతున్-ఔ-యుసీ-బహుమ్-తేజాబున్-అలీమ్. 64. అలా-ఇన్న-లిల్లాహి-మా-ఫిస్-సమా-వాతి-వల్-అర్జిఖద్-యతే-లము-మాఅన్-తుమ్-తేలైహి. వ-యౌమ-యుర్-జఊన-ఇలైహి-ఫ-యునబ్బి-ఉహుమ్-బిమా-తేమ్మిలూ. వల్లాహు-బి-కుల్లి-షైఇన్-తేలీమ్.

### సూరతుల్ పుర్ఖాన్ మక్కీ, రుకూ-6, ఆయతె-77

బిస్మిల్లా - హిర్రహ్మా - నిర్రహీమ్.

1. తబారకల్లజీ-నజ్-జలల్-పుర్ఖాన-తేలా-తేబ్-దిహీ-లి-యకూన-లిల్-తేలమీన-నజీరా. 2. అల్లజీ-లహూ-ముల్-కుస్-సమావాతి-వల్-అర్జి-వలమ్-యత్-తఖిజ్-వలదన్-వలమ్-యకుల్-లహూ-షరీకున్-ఫిల్-ముల్కి-వ-ఖలఖే-కుల్ల-షైఇన్-ఫ-ఖేద్దరహూ-తఖ్దీరా.

قد افلح ١٨ ٣٦٠ الفرقان ٢٥

اِنَّمَا الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَاِذَا كَانُوْا
مَعَهٗ عَلٰٓى اَمْرٍ جَامِعٍ لَّمْ يَذْهَبُوْا حَتّٰى يَسْتَاْذِنُوْهُ ؕ اِنَّ
الَّذِيْنَ يَسْتَاْذِنُوْنَكَ اُولٰٓئِكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَرَسُوْلِهٖ ۚ
فَاِذَا اسْتَاْذَنُوْكَ لِبَعْضِ شَاْنِهِمْ فَاْذَنْ لِّمَنْ شِئْتَ مِنْهُمْ
وَاسْتَغْفِرْ لَهُمُ اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ لَا تَجْعَلُوْا دُعَآءَ
الرَّسُوْلِ بَيْنَكُمْ كَدُعَآءِ بَعْضِكُمْ بَعْضًا ؕ قَدْ يَعْلَمُ اللّٰهُ الَّذِيْنَ
يَتَسَلَّلُوْنَ مِنْكُمْ لِوَاذًا ۚ فَلْيَحْذَرِ الَّذِيْنَ يُخَالِفُوْنَ عَنْ اَمْرِهٖٓ
اَنْ تُصِيْبَهُمْ فِتْنَةٌ اَوْ يُصِيْبَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝ اَلَآ اِنَّ لِلّٰهِ مَا
فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قَدْ يَعْلَمُ مَآ اَنْتُمْ عَلَيْهِ ؕ وَيَوْمَ
يُرْجَعُوْنَ اِلَيْهِ فَيُنَبِّئُهُمْ بِمَا عَمِلُوْا ؕ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝ ع ٩

سُوْرَةُ الْفُرْقَانِ مَكِّيَّةٌ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

تَبٰرَكَ الَّذِيْ نَزَّلَ الْفُرْقَانَ عَلٰى عَبْدِهٖ لِيَكُوْنَ لِلْعٰلَمِيْنَ نَذِيْرًا ۝١
الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَمْ يَتَّخِذْ وَلَدًا وَّلَمْ يَكُنْ
لَّهٗ شَرِيْكٌ فِى الْمُلْكِ وَخَلَقَ كُلَّ شَيْءٍ فَقَدَّرَهٗ تَقْدِيْرًا ۝٢

منزل ٤

62. దేవునియందు ఆతని ప్రవక్తయందును విశ్వాసము గలిగి యేదైన ఒక కార్యమునకు సభలో ప్రవక్త వెంటనున్న సమయమున ఆతని సెలవు పుచ్చుకొనక పోనివారలే విశ్వాసులు. ఎవరు నీ సెలవు పుచ్చుకొను చున్నారో వారే దేవునిని ఆతని ప్రవక్తను విశ్వసించుచున్న వారలు. వారు ఏదైన తమ పనికై నిన్ను సెల వడిగినచో వారిలో నీవు కోరిన వారికి సెల వొసంగుము. వారి కొఱకు దేవుని మన్నింపు వేఁడుము. నిశ్చయముగ దేవుడు క్షమించువాడు. దయగలవాడు. మీలో ఒకరి నొకరు పిలిచికొనునట్లు ప్రవక్త పిలుపును. మీరు అనుకొనవద్దు. (1) మీలో నెవరు ఇతరుల చాటు నుండి మెల్లగా జాఱిపోదురో వారిని దేవుఁడు ఎఱుంగును. కావున ఎవరు దేవుని యాజ్ఞను వ్యతిరేకించుచున్నారో వారు తమకు ఏదైన నొక ఆపద లేదా దుఃఖకరమైన శిక్ష గలుగునేమో అని భయపడవలెను. 64. (2) వినుఁడు. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము దేవునిదే. మీ స్థితి దేవునికి బాగుగ తెలియును. అందఱు ఆతని యొద్దకే రప్పింపఁబడునట్టి దినము దేవునికి తెలియును. అపుడు వారు చేసియున్న కర్మలను వారికి తెలుపును. దేవుఁడు ప్రతి విషయము నెఱుంగువాఁడు.

సూరతుల్ పుర్ఖాన్ 25. మక్కీ 77 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాఁడునగు అల్లాః పేర.

1. లోకములోనున్న వారందఱిని భయపెట్టుటకు పుర్ఖాను గ్రంథమును తన సేవకునకు నొసంగినట్టి దేవుఁడు చాల మహిమ గల వాఁడు. 2. ఆకాశములలోను భూమిలోను ప్రభుత్వము ఆతనికే యున్నది. ఆతఁడు ఎవ్వనిని తనకు కుమారునిఁగ చేసికొన లేదు. అధికారములో నాతని కెవరును భాగస్థులు లేరు. ఆతఁడు ప్రతి వస్తువును పుట్టించి దాని నియమమును విధించెను.

3. వత్-తఖజూ-మిన్-దూనిహీ-ఆలిహతల్-లా-యఖ్-లుఖూన-షైఅన్-వహుమ్-యుఖ్-లఖూన-వలా-యమ్-లికూన-లి-తన్-ఫుసిహిమ్-జర్రన్-వ-లా-నఫ్-అన్-వలా-యమ్-లికూన-మౌతన్-వలా-హయాతన్-వలా-నుషూరా. 4. వ-ఖాలల్-లజీన-కఫరూ-ఇన్-హాజా-ఇల్లా-ఇఫ్కు-నిఫ్తరాహు-వ-అతే-నహూ-తలైహి-ఖౌమున్-ఆఖరూన్. ఫ-ఖద్-జాఊ-జుల్మన్-వ-జూరా. 5. వ-ఖాలూ-తసాతీరుల్-అవ్వలీ-నక్-తతబహా-ఫ-హియ-తుమ్‌లా-తలైహి-బుక్-రతన్-వ-అసీలా. 6. ఖుల్-అన్-జలహుల్-లజీ-యత్-లముస్-సిర్ర-ఫిస్-సమా-వాతి-వల్-అర్‌జి. ఇన్నహూ. కాన-గఫూ-రర్-రహీమా. 7. వ-ఖాలూ-మా-లి-హాజర్-రసూలి-యాకు-లుత్-తేఆమ-వ-యమ్‌షీ-ఫిల్-అస్వాఖి. లౌలా-ఉన్-జిల-ఇలైహి-మ లకున్. ఫ-యకూను-మఅహూ-నజీరా. 8. ఔ-యుల్‌ఖా-ఇలైహి-కన్-జున్-ఔ-త-కూను-లహూ-జన్నతున్-యాకులు-మిన్‌హా-వ-ఖాలజ్-జాలిమూన-ఇన్-తత్-తబిఊన-ఇల్లా-రజులమ్-మస్-హూరా. 9. ఉన్-జుర్-కైఫ-జరబూ-లకల్-అమ్-సాల-ఫ-జల్లూ-ఫలా-యస్-తతీ-ఊన-సబీలా. 10. తబార-కల్లజీ-ఇన్-షాఅ-జఅల-లక-ఖైరమ్-మిన్-జాలిక-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్‌తి-హల్-అన్-హారు-వ-యజ్-అల్-లక-ఖుసూరా. 11. బల్-కజ్-జబూ-బిస్-సాఅతి-వ-అత్-తద్నా-లి-మన్-కజ్-జబ-బిస్-సాఅతి-సఈరా.

قد افلح ١٨ ٣٦١ الفرقان ٢٥

وَاتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اٰلِهَةً لَّا يَخْلُقُوْنَ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ
وَلَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ ضَرًّا وَّلَا نَفْعًا وَّلَا يَمْلِكُوْنَ مَوْتًا
وَّلَا حَيٰوةً وَّلَا نُشُوْرًا ۝٣ وَقَالَ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ هٰذَآ اِلَّآ
اِفْكُ ۨافْتَرٰىهُ وَاَعَانَهٗ عَلَيْهِ قَوْمٌ اٰخَرُوْنَ ۚ فَقَدْ جَآءُوْ
ظُلْمًا وَّزُوْرًا ۝٤ وَقَالُوْٓا اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ اكْتَتَبَهَا فَهِيَ
تُمْلٰى عَلَيْهِ بُكْرَةً وَّاَصِيْلًا ۝٥ قُلْ اَنْزَلَهُ الَّذِيْ يَعْلَمُ السِّرَّ
فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ اِنَّهٗ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ۝٦ وَقَالُوْا
مَالِ هٰذَا الرَّسُوْلِ يَاْكُلُ الطَّعَامَ وَيَمْشِيْ فِي الْاَسْوَاقِ ۭ
لَوْلَآ اُنْزِلَ اِلَيْهِ مَلَكٌ فَيَكُوْنَ مَعَهٗ نَذِيْرًا ۝٧ اَوْ يُلْقٰٓى
اِلَيْهِ كَنْزٌ اَوْ تَكُوْنُ لَهٗ جَنَّةٌ يَّاْكُلُ مِنْهَا ۭ وَقَالَ الظّٰلِمُوْنَ
اِنْ تَتَّبِعُوْنَ اِلَّا رَجُلًا مَّسْحُوْرًا ۝٨ اُنْظُرْ كَيْفَ ضَرَبُوْا لَكَ
الْاَمْثَالَ فَضَلُّوْا فَلَا يَسْتَطِيْعُوْنَ سَبِيْلًا ۝٩ تَبٰرَكَ الَّذِيْٓ
اِنْ شَاۗءَ جَعَلَ لَكَ خَيْرًا مِّنْ ذٰلِكَ جَنّٰتٍ تَجْرِيْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۙ وَيَجْعَلْ لَّكَ قُصُوْرًا ۝١٠ بَلْ كَذَّبُوْا
بِالسَّاعَةِ وَاَعْتَدْنَا لِمَنْ كَذَّبَ بِالسَّاعَةِ سَعِيْرًا ۝١١

منزل ٤

3. జనులు దేవుని వదలి అనేక దైవములను కల్పించికొని యున్నారు. అవి యేమియు సృష్టింపఁజాలనివి. అవి సృష్టింపఁబడినవి. తమ ఆత్మలకే నష్టము గాని లాభము గాని చేయఁజాలనివి. అవి చంపుటకుఁగాని బ్రతికించుటకుఁగాని (ప్రాణము పోసి) లేపుటకుఁగాని శక్తి లేనివి. 4. తిరస్కరించినట్టివారు "ఇది శుద్ధ అసత్యము మాత్రమే. ఇది అతడు కల్పించుకొన్నది. ఇతర జనులు ఇందు అతనికి తోడుపడియున్నారు" అని పలుకసాగిరి. కావున వారు చాల అన్యాయమునకును అసత్యమునకును పూనిన వారైరి. 5. "ఇవి పూర్వగాథలు. వీనిని అతఁడు వ్రాసికొనెను. కావున అవి ఉదయము సాయంకాలము అతనివద్ద పఠింపఁ బడుచుండును" అని అవిశ్వాసులు పలికిరి. 6. ఆకాశములలోను భూమి లోనున్న రహస్యముల నెఱుంగువాఁడు దానిని పంపెను. అని ఓ ప్రవక్త! పలుకుము. నిశ్చయముగ దేవుఁడు క్షమించు వాఁడు, దయగల వాఁడు. 7. అవిశ్వాసులు " ఈ ప్రవక్తకు ఏమైనది. అన్నము తినుచున్నాఁడే! బజారులలో తిరుగు చున్నాఁడే! ఎందులకు ఒక దేవదూత ఆతనివద్దకు పంపఁబడి ఆతని వెంట ఉండి భయపెట్టుట లేదు! ఆతనికి ఖజానా లబింప లేదు! లేదా ఆయన అనుభవించుటకు ఒక తోఁట యుండలేదు!" అని పలుక సాగిరి. దుష్టులు (ముసల్మానులతో) "మీరు ఒక జాలవిద్యకు లోనైన వాని ననుసరించు చున్నారు" అని పలుక సాగిరి. 9. ఓ ముహమ్మదు! చూడుము. వారెట్లు నిన్ను గూర్చి యుదాహరణములు పలుకు చున్నారో! వారు మార్గము తప్పిపోయిరి. ఇఁక వారు బొత్తిగ సన్మార్గము పొందఁజాలరు. 10.ఆతఁడు చాల మహిమ గల వాఁడు. ఆతఁడు కోరినచో దానికంటె మేలైనవి అనఁగా ప్రవహించు కాలువలుగల తోఁటల నొసంగఁ గలఁడు. నీ కొఱకు మేడలు నిర్మింపఁ గలఁడు. 11. అట్లుకాదు. వారు పునరుత్థాన దినమును తిరస్కరించు చున్నారు. ఎవరు తీర్పు దినమును తిరస్కరింతురో వారి కొఱకు మేము నరకమును సిద్ధపఱచి యున్నారము.

12. ఇజా-రఅత్-హుమ్-మిమ్-మకానిమ్-బఈదిన్-సమిఊ-లహా-తగయ్యు-జన్-వ-జఫీరా. 13. వ-ఇజా-ఉల్ఖూ-మిన్హా-మకానన్-జయ్యి-ఖమ్-ముఖర్రనీన-దఔ-హునా-లిక-సుబూరా.-14. లా-తద్-ఉల్-యౌమ-సుబూరన్-వాహిదన్-వద్ఊ-సుబూరన్-కసీరా. 15. ఖుల్-అ-జాలిక-ఖైరున్-అమ్-జన్నతుల్-ఖుల్-దిల్-లతీ-వుఇద-ల్-ముత్త-ఖూన్. కానత్-లహుమ్-జజా-అన్వ-మసీరా. 16. లహుమ్-ఫీహా-మా-యషాఊన-ఖాలి-దీన. కాన-అలా-రబ్బిక-వఅ్-దమ్-మస్-ఊలా. 17. వ-యౌమ-యహ్-షురు-హుమ్-వమా-యఅ్-బుదూన-మిన్-దూనిల్లాహి-ఫ-యఖూలు-అ-అన్తుమ్-అజ్-లల్-తుమ్-ఇబాదీ-హా-ఉలాఇ-అమ్-హుమ్-జల్లుస్-సబీల్. 18. ఖాలూ-సుబ్-హానక-మా-కాన-యమ్బగీ-లనా-అన్-నత్-తఖిజ-మిన్-దూనిక-మిన్-ఔలియాఅ-వలాకిమ్-మత్-తఅ్త-హుమ్-వ-ఆబా-అహుమ్-హత్తా-ససుజ్-జిక్ర-వ-కానూ-ఖౌమమ్-బూరా. 19. ఫ-ఖద్-కజ్-జబూ-కుమ్-బిమా-తఖూలూన-ఫమా-తస్-తతీఊన-సర్ఫన్-వలా-నస్రా. వమన్-యజ్-లిమ్-మిన్-కుమ్-నుజిఖ్-హు-అజాబన్-కబీరా. 20. వమా-అర్-సల్నా-ఖబ్ లక-మినల్-ముర్-సలీన-ఇల్లా-ఇన్నహుమ్-ల-యాకులూ-నత్-తఆమ-వ-యమ్-షూన-ఫిల్-అస్వాఖ్. వ-జఅల్నా-బఅ్-జకుమ్-లి-బఅ్-జిన్-ఫి-నతన్. అ-తస్-బిరూన-వ-కాన-రబ్బుక-బసీరా.

قد افلح ١٨ ٣٦٢ الفرقان ٢٥

إِذَا رَأَتْهُم مِّن مَّكَانٍۭ بَعِيدٍ سَمِعُوا۟ لَهَا تَغَيُّظًا وَزَفِيرًا ﴿١٢﴾
وَإِذَآ أُلْقُوا۟ مِنْهَا مَكَانًا ضَيِّقًا مُّقَرَّنِينَ دَعَوْا۟ هُنَالِكَ
ثُبُورًا ﴿١٣﴾ لَّا تَدْعُوا۟ ٱلْيَوْمَ ثُبُورًا وَٰحِدًا وَٱدْعُوا۟ ثُبُورًا
كَثِيرًا ﴿١٤﴾ قُلْ أَذَٰلِكَ خَيْرٌ أَمْ جَنَّةُ ٱلْخُلْدِ ٱلَّتِى وُعِدَ
ٱلْمُتَّقُونَ ۚ كَانَتْ لَهُمْ جَزَآءً وَمَصِيرًا ﴿١٥﴾ لَّهُمْ فِيهَا مَا يَشَآءُونَ
خَٰلِدِينَ ۚ كَانَ عَلَىٰ رَبِّكَ وَعْدًا مَّسْـُٔولًا ﴿١٦﴾ وَيَوْمَ يَحْشُرُهُمْ
وَمَا يَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ فَيَقُولُ ءَأَنتُمْ أَضْلَلْتُمْ
عِبَادِى هَٰٓؤُلَآءِ أَمْ هُمْ ضَلُّوا۟ ٱلسَّبِيلَ ﴿١٧﴾ قَالُوا۟ سُبْحَٰنَكَ
مَا كَانَ يَنۢبَغِى لَنَآ أَن نَّتَّخِذَ مِن دُونِكَ مِنْ أَوْلِيَآءَ وَ
لَٰكِن مَّتَّعْتَهُمْ وَءَابَآءَهُمْ حَتَّىٰ نَسُوا۟ ٱلذِّكْرَ وَكَانُوا۟ قَوْمًۢا
بُورًا ﴿١٨﴾ فَقَدْ كَذَّبُوكُم بِمَا تَقُولُونَ فَمَا تَسْتَطِيعُونَ صَرْفًا
وَلَا نَصْرًا ۚ وَمَن يَظْلِم مِّنكُمْ نُذِقْهُ عَذَابًا كَبِيرًا ﴿١٩﴾
وَمَآ أَرْسَلْنَا قَبْلَكَ مِنَ ٱلْمُرْسَلِينَ إِلَّآ إِنَّهُمْ لَيَأْكُلُونَ
ٱلطَّعَامَ وَيَمْشُونَ فِى ٱلْأَسْوَاقِ ۗ وَجَعَلْنَا بَعْضَكُمْ
لِبَعْضٍ فِتْنَةً أَتَصْبِرُونَ ۗ وَكَانَ رَبُّكَ بَصِيرًا ﴿٢٠﴾

منزل ٤

12. అది వారిని దూరము నుండియే చూచును. అపుడు, అందుండు ఘోర శబ్దము వారు విందురు. 13. అందు వారు బంధింపఁబడి ఒక యిఱుకైన స్థలములో వేయఁబడు నపుడు అచ్చట వారు చావును పిలుతురు. 14. "ఈ దినము మీరు ఒక్క చావును పిలువకుఁడు. పెక్కు చావులను పిలువుఁడు" (అని వారితో చెప్పఁ బడును.) 15. ఇది మేలా! లేక భక్తులకు వాగ్దానము చేయఁబడి యున్న శాశ్వతమైన స్వర్గము మేలా! అది వారి ప్రతిఫలమును నివాసమును. 16. అందు వారు కోరునది వారికి లభించును. అందు వారు శాశ్వతముగ నుందురు. ఇది నీ ప్రభువు ఒసంగిన వాగ్దానము. ఇది వేఁడదగినది. దేవుఁడు ఆ దినమందు వారిని, వారు దేవుని వదలి ఆరాధించు చున్న వారిని ఒక చోట చేర్చి 'ఏమి? మీరు ఈ నా దాసులను మార్గము తప్పించితిరా! లేక వారే మార్గము తప్పిపోయిరా!' అని వారితో పలుకుము. 18. "ఓ దేవా! నీవు పరమ పవిత్రుఁడవు. మేము నిన్ను వదలి యితరులను సహాయులఁగఁ జేసి కొనుటకు మాకు తగదే! కాని నీవు వారికిని వారి తాత ముత్తాతలకును చాల సౌఖ్యముల నొసంగి యున్నాఁడవు. తుదకు వారు నీ ధ్యానమును మఱచి పోయిరి. వారు నాశము నొందిన వారలైరి" అని పలుకుదురు. 19. "చూడుఁడు. మీరు పలుకు చున్న మాటలు సత్యములు కావు" అని ఈ మీ దైవము పలికెను. కావున మీరు ఇఁక శిక్షను తొలఁగించు కొనఁ జాలరు. మీకు సహాయమును లభింపఁ జాలదు. మీలో నెవఁడు పాపిష్ఠుఁడుగ నున్నాఁడో వానికి పెద్ద బాధను రుచి చూపెదము" అని చెప్పఁ బడును. 20. మేము నీకు పూర్వము పంపియున్న అందఱు ప్రవక్తలును అన్నము తినుచుండిరి. బజారులలో తిరుగు చుండిరి. మేము మీలో ఒకని నొకనికి పరీక్షగఁ జేసి యున్నారము. ఏమి? మీరు ఓర్పు గలిగి యుందురా! నీ ప్రభువు సర్వము చూచుచునే యున్నాఁడు.